క్లుప్తంగా

చీరలు, రంజాన్ కిట్ల పంపిణీ



గూడూరు: స్థానిక షాదీ మంజిల్‌లో మహ్మదీయన్ వెల్ఫేర్ నెట్ ఆధ్వర్యంలో 150 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు చీరలతోపాటు 14 రకాల వస్తువులతో కూడిన రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. నెట్‌వర్క్ గౌరవాధ్యక్షుడు షేక్ రియాజ్ అహ్మద్, అధ్యక్షుడు మహబూబ్‌బాషా, అన్వర్, మగ్దూం, అబ్దుల్ రహీం, షబ్బీర్, రవూఫ్, జిలానీ, కాలేషా, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

కష్టానికి తగిన గుర్తింపు



వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): వైఎస్సార్ సీపీకి తాను అందించిన సేవలకు తగిన గుర్తింపు దక్కిందని యాచవరం పీఏసీఎస్ అధ్యక్షుడిగా నియమితులైన రావెళ్ల వెంకటకృష్ణమనాయుడు అన్నా రు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు పదవి రావడానికి కృషి చేసిన నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు పదవి రావడంతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు.

హక్కులను కాలరాస్తున్నాయ్!

గూడూరు: ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఆరోపించారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆటో యూనియన్ మొదటి మహాసభను శుక్రవారం నిర్వహించారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎస్ యాదగిరి, శంకరయ్య పాల్గొన్నారు.

కల్యాణం..కమనీయం



కోట: గూడలి సంగమేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి కల్యాణోత్సవం కనులపండువగా నిర్వహించారు. వేదపండితులు కామాక్షీదేవి, సంగమేశ్వరస్వామివారి ఉత్సవ మూర్తులకు విశేషాలంకరణ చేసి గజవాహనంపై కొలువుదీర్చి ఊరేగించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కల్యాణ వేదికపై స్వామి,అమ్మవార్ల ఉత్సవమూర్తులను కొలువుదీర్చి, శాస్త్రోక్తంగా కల్యాణోత్సవం నిర్వహించారు. స్వామివారి కల్యాణంతోపాటు ఆలయ ప్రాంగణంలో 20 జంటలు ఒక్కటయ్యాయి. మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ మాలెపాటి భాస్కర్‌రెడ్డి, ఈఓ శశాంక్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

సైనిక స్కూల్ ఎంట్రెన్స్‌లో రాపూరు చిన్నారి ప్రతిభ




రాపూరు: మండల కేంద్రానికి చెందిన పార్థశివారెడ్డి సైనిక స్కూల్ ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనపరిచాడు. దీంతో ఆ చిన్నారి ఆరో తరగతిలో ప్రవేశానికి ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయి జనరల్ విభాగంలో పార్థు రెండో ర్యాంకు సాధించి చిత్తూరు జిల్లా కలికిరిలోని సైనిక పాఠశాల్లో సీటు సాధించాడు. ఆ చిన్నారి తండ్రి కోటారెడ్డి బీఎస్ఎన్‌ఎల్‌లో జెటీఓగా, తల్లి ఉషారాణి ప్రభుత్వ బాలికల పాఠశాల్లో గణిత శాస్త్ర ఉపాధ్యాయినిగా రాపూరులోనే పనిచేస్తున్నారు.

సైదాపురం సొసైటీ అధ్యక్షుడిగా శివకుమార్



సైదాపురం: స్థానిక సొసైటీ అధ్యక్షుడిగా గోగినేని శివకుమార్‌ను నియమిస్తూ సింగిల్ విండో కార్యాలయానికి శుక్రవారం ఉత్తర్వులు అందాయని సీఈఓ శ్రీనివాసులు తెలిపారు. అలాగే సభ్యులుగా గజ్జెల శివారెడ్డి, పి నాగరాజులుగా నియమించారన్నారు.

50 మంది రక్తదానం



నాయుడుపేట: స్థానిక ప్రభుత్వాస్పత్రిలో శుక్రవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. బ్లడ్ స్టోరేజ్ కేంద్రం ఇన్‌చార్జి డాక్టర్ కే వెంకటరత్నం సారథ్యంలో జరిగిన ఈ శిబిరంలో 50 మందికి పైగా రక్తదానం చేశారు. మెడికల్ సూపరింటెండెంట్ పీఎస్ అమర్‌నాథ్, వైద్యురాలు సాయిరూప, గూడూరు ఏరియా ఆస్పత్రి నోడల్ అధికారి సందీప్ శ్రీనివాస్, అర్బన్ సీఐ నర్సింహరావు, ఎస్‌ఐలు కృష్ణయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బాబురెడ్డికి పరామర్శ

చిట్టమూరు: మండలంలోని మల్లాం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ జిల్లా ట్రేడ్ యూనియన్ కార్యదర్శి చెన్నారెడ్డి బాబురెడ్డిని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు శుక్రవారం పరామర్శించారు. బాబురెడ్డి తండ్రి ఆదిపరెడ్డి గురువారం రాత్రి మృతి చెందాడు. దీంతో ఎమ్మెల్యే శుక్రవారం మల్లాంలోని బాబురెడ్డి నివాసానికి వెళ్లి బాబురెడ్డి తండ్రి మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్ సీపీ నాయకులు వంకా రమణయ్య, దేవారెడ్డి సుధాకర్‌రెడ్డి, షేక్ రెహ్మాన్ ఉన్నారు.

పేదల ఆశాజ్యోతి అంబేడ్కర్

వెంకటగిరిరూరల్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ అని వెంకటగిరి ఎంపీపీ తంబిరెడ్డి తనుజారెడ్డి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నాయకులు శివారెడ్డి, పాల్గొన్నారు. మండలంలోని వల్లివేడు 9వ బెటాలియన్‌లో కమాండెంట్ పి ప్రకాష్ ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకున్నారు. అలాగే త్రిభువనిసెంటర్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అండేడ్కర్ జయంతి వేడుకలు జరిగాయి.

బాలాయపల్లిలో....

బాలాయపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేడ్కర్ జయంతి జరుపుకున్నారు. జయంపు దళితవాడ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళిలర్పించారు. జయంపు సర్పంచ్ సిద్దయ్య, నాయకులు అల్లం శేఖర్, పెంచలయ్య, మణి తదితరులు పాల్గొన్నారు.

దక్కిలిలో..

మండలంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ రాజశేఖర్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సైదాపురంలో....

మండలంలో అంబేడ్కర్ జయంతి వేడుకలును జరుపుకున్నారు జెడ్పీటీసీ సభ్యులు చిత్తలూరు పోలయ్య, సైదాపురం సర్పంచ్ శారదమ్మ , వైస్ ఎంపీపీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కలువాయిలో...

మండలంలో అంబేడ్కర్ జయంతి ఘనంగా జరుపుకున్నారు. జెడ్పీటీసీ సభ్యులు బి.అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి పాల్గొన్నారు.

రాపూరులో.....

మండలంలో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని అంబేడ్కర్ చిత్రపటానికి వైస్ ఎంపీపీ ప్రసన్న నివాళులర్పించారు. జెడ్పీ ఉపాధ్యక్షురాలు చిగురుపాటి ప్రసన్న, పెంచలకోన దేవస్థానం చైర్మన్ చెన్ను తిరుపాల్‌రెడ్డి, రాపూరు సర్పంచ్ జయమ్మ పాల్గొన్నారు.



వెంకటగిరిలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీపీ తనుజారెడ్డి, దక్కిలిలో..



సబ్ కలెక్టర్ కార్యాలయంలో..

గూడూరు నియోజకవర్గంలో..

గూడూరు: నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ శుక్రవారం అంబేడ్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గురవయ్య ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. చెన్నూరులో పార్టీ సీనియర్ నాయకులు చేవూరు విజయ్‌మోహన్‌రెడ్డి దాతృత్వంతో అంబేడ్కర్ విగ్రహాన్ని ప్రారంభించారు. చెమిర్తి సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంచిపెట్టారు. మండల కేంద్రమైన చిల్లకూరు, తిమ్మనగారిపాళెం, కలవకొండ తదితర గ్రామాల్లో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కోట మండలంలోని పలు గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిగాయి. కోట దళితవాడలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఎంపీటీసీ మోబీన్‌భాషా, ఉప సర్పంచ్ భాస్కర్, డాక్టర్ రామకృష్ణారావు, పీవీ కృష్ణయ్య, ఆర్వీ రమణయ్య తదితరులు పాల్గొన్నారు. వాకాడు మండలంలోని పలు గ్రామాల్లో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. చిట్టమూరు మండలంలోని పలు గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం అంబేడ్కర్ జయంతి జరుపుకున్నారు. ఆర్డీఓ కిరణ్ కుమార్ అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వాడవాడలా.. జయంతి

సూళ్లూరుపేట: నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అంబేడ్కర్ జయంతి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, వైస్ చైర్మన్లు పోలూరు పద్మా మిల్టన్, చిన్ని సత్యానారాయణ, నాయుడుపేట చైర్ పర్సన్ కటకం దీపిక, ట్రేడ్‌యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకట రమణా రెడ్డి, ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే షార్‌లో అసోసియేట్ డైరెక్టర్ ఆర్ వెంకట్రామన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి జరుపుకున్నారు. షార్ కంట్రోలర్ శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ సెంథిల్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే ఏడీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యరబోతు సుబ్రమణ్యం సారథ్యంలో అంబేడ్కర్ ధర్మపోరాట సమితి ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో దళిత సీనియర్ నేత ఆవుల ప్రసాదరావు పాలగ్నారు. అలాగే అంబేడ్కర్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్ల చిన్న ఆధ్వర్యంలో డాక్టర్ అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.



వెంకటగిరి రూరల్: నివాళులర్పిస్తున్న భాస్కర్‌రెడ్డి



రాపూరులో పాల్గొన్న ప్రసన్న, వీర్రాజు



సైదాపురంలో..



గూడూరు: నివాళులర్పిస్తున్న ఆర్డీఓ



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న విజయ్‌మోహన్‌రెడ్డి



తిమ్మనగారిపాళెంలో..





నివాళులర్పిస్తున్న షార్ అసోసియేట్ డైరెక్టర్ వెంకట్రామన్, బస్టాండ్ సెంటర్‌లో..



పెళ్లకూరులో..









దొరవారిసత్రంలో.., తడ మండలంలో.. పాల్గొన్న ఎంపీపీ రఘురెడ్డి, ఓజిలి మండలంలో.. పాల్గొన్న ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి , నివాళులర్పిస్తున్న నల్లపరెడ్డి వినోద్‌రెడ్డి తదితరులు

వైభవంగా గరుడవాహన సేవ



సైదాపురం: మండలంలోని వైకుంఠపురంలో ఉన్న శ్రీమహావిష్ణువు ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారు గరుడవాహనంపై విహరించారు. ఉదయం స్వామివారికి విశేషాలంకరణ చేసి, పూజలు జరిపారు. అనంతరం స్వామి వారిని గరుడవాహనంపై కొలువుదీర్చి, ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగించారు. గరుడోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

మేధోశక్తి పెంపునకే పోటీ పరీక్షలు

చిల్లకూరు: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల్లో మేధోశక్తి పెంపొందించడానికే పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నామని జిందాల్ పరిశ్రమ ప్రతినిధులు తెలిపారు. జిందాల్ సింహపురి ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ సహకారంతో తమ్మినపట్నంలో సర్పంచ్ నెల్లిపూడి అధ్యక్షతన మండలంలోని పది ప్రభుత్వ పాఠశాలలోని వంద మంది విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. ఓవరాల్‌గా ప్రథమ స్థానం సాధించిన ఏరూరు పాఠశాలకు యటపల్లి శరణ్‌రెడ్డి సహకారంతో రూ.20 వేలు, ద్వితీయ దక్కించుకున్న తిక్కవరం పాఠశాలకు, తృతీయ స్థానంలో నిలిచిన వరగలి పాఠశాలకు కృష్ణపట్నం పోర్టు పీఆర్వో వేణుగోపాల్ సహకారంతో రూ.10 వేలు, రూ.5 వేలు నగదు బహుమతులను అందజేశారు. పరిశ్రమ ప్రతినిధులు శ్రీనివాసరావు, మన్సూరి, అరుణ్‌రిషీద్, జోలన్‌మాథ్యూ, శివంగి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వేడుకగా గంధోత్సవం

నాయుడుపేటటౌన్: పట్టణంలోని ముస్లింవీధిలో ఉన్న హాజరత్ మౌలాలీ దర్గాలో గంధోత్సవం వైభవంగా నిర్వహించారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రత్యేక పాతేహా జరిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, నాయకులు షేక్ షఫీ, కౌన్సిలర్లు పాపాడి చంద్రారెడ్డి, పాలేటి నాగార్జున పాల్గొన్నారు.

అభినందనీయం

చిల్లకూరు: బాటసారుల దాహార్తి తీర్చడం ఎంతో అభినందనీయమని ఎస్‌ఐ గోపాల్ అన్నారు. వరగలి క్రాస్ రోడ్డులో చేడిమాలకు చెందిన రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు మన్నెం శీనయ్య, ఎంపీటీసీ సభ్యుడు ఎల్లసిరి జానకిరామ్, ట్రస్టు ప్రతినిధులు శ్రీనివాసులు, రామానాయుడు, బాబు పాల్గొన్నారు.

విజ్ఞానానికి ప్రతి రూపం అంబేడ్కర్



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరు: బీఆర్ అంబేడ్కర్ విజ్ఞానానికి ప్రతిరూపమని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని, పట్టణంలోని టవర్‌క్లాక్ సెంటర్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఏరియా ఆస్పత్రిలోని రోగులకు రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మిక తదితర రంగాల్లో ప్రజ్ఞాశీలన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు బత్తిన విజయ్‌కుమార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు బీ శ్రీనివాసులు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు బాసటగా నిలుద్దాం



లబ్ధిదారుకు బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేటటౌన్: సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అందరం బాసటగా నిలుద్దామని ఎమ్మెల్యే, కిలివేటి సంజీవయ్య పిలుపునిచ్చారు. మండలంలోని కాపులూరులో శుక్రవారం గడప గడపకు మన ప్రభు త్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం సంక్షేమ పథకాలను వివరించి, బుక్‌లెట్లను అందజేశారు. స్థానికులు విన్నవించిన సమస్యలను తెలుసుకుని కొన్నింటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి, ఒట్టురు కిషోర్ యాదవ్, కామిరెడ్డి రాజారెడ్డి, బైనా మల్లికార్జున రెడ్డి, కటకం జయరామయ్య, చమదం రాజేష్, దారా రవి, వైస్ ఎంపీపీ నెలవల మమత పాల్గొన్నారు.

దేశం గర్వించే మేధావి అంబేడ్కర్



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి: భారతదేశం గర్వించదగిన మేధావి అంబేడ్కర్ అని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కాంపాళెంలో శుక్రవారం జరిగిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో భాగంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, వైస్‌చైర్మన్‌లు సీహెచ్ ఉమామహేశ్వరి, ఎస్ బాలయ్య, నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, నక్కా వెంకటేశ్వరరావు, కాసుల శివకుమార్, చిట్టేటి హరికృష్ణ, గూడూరు భాస్కర్‌రెడ్డి, వి కార్తీక్‌రెడ్డి, పి దశరథరామిరెడ్డి, ఎల్ కోటీశ్వరరావు పాల్గొన్నారు.

నిరుపేదల ఆశాకిరణం



నాయుడుపేటలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి

సూళ్లూరుపేట: నిరుపేదల పాలిటి ఆశాకిరణం అంబేడ్కర్ అని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే శుక్రవారం నాయుడుపేట పాత బస్టాండ్ సెంటర్, సూళ్లూరుపేట ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయుడుపేటలో భారీ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా భారీ కేక్‌లను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.

శిక్షణ ఇచ్చేందుకు సిద్ధం

చిల్లకూరు: నాబార్డు ఆధ్వర్యంలో పొదుపు గ్రూపు మహిళలకు వివిధ రంగాల్లో నైపుణాలపై శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని నాబార్డు అధికారులు తెలిపారు. తమ్మినపట్నంలో సర్పంచ్ నెల్లిపూడి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామస్తులు, పొదుపు మహిళలు, రైతులతో సమావేశం నిర్వహించారు. నాబార్డు పీడీ పీ రమేష్‌బాబు, కోఆర్డినేటర్ కృష్ణకుమారి పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందాం





నెల్లూరుపల్లెలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, భువనగిరిపాళెంలో..





చాగణంలో.. పాల్గొన్న సర్పంచ్ పెంచలయ్య, రాపూరులో కరపత్రాలను అందిస్తున్న గౌరి

కోట: సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని వైఎస్సార్ సీపీ నాయకులు పిలుపునిచ్చారు. మండలంలోని నెల్లూరుపల్లెలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నేత నేదురుమల్లి హరీష్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు శానంపూడి గోపాల్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, శ్రీశంకర్‌రెడ్డి, చంద్ర పాల్గొన్నారు.

ఓజిలిలో..

ఓజిలి: భువనగిరిపాళెంలో సర్పంచ్ చల్లా హంసవేణి, భట్లకనుపూరులో ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి, సగుటూరులో సర్పంచ్ పంజాం వసంతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు నాగేశ్వర్‌రావు, యనమల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

సైదాపురంలో..

సైదాపురం: మండలంలోని చాగణంలె సర్పంచ్ ఇండ్ల పెంచలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నేతలు చంద్రారెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



భీమవరంలో..

రాపూరులో..

రాపూరు: ఎంపీటీసీ సభ్యురాలు గౌరి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఏటూరు మురళీమోహన్‌రెడ్డి, కన్వీనర్లు పిచ్చిరెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు: ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా ఆధ్వర్యంలో బీమవరంలో జరిగిన కార్యక్రమంలో.. నాయకులు కరణం రఘునాయుడు, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

వెంకటగిరి అభివృద్ధే ధ్యేయంగా కృషి



వెంకటగిరి: పట్టణ అభివృద్ధే ధ్యేయంగా సమష్టిగా కృషి చేద్దామని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన నివాసంలో శుక్రవారం కౌన్సిలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వార్డుల్లో ప్రజలతో మమేకం అయ్యేందుకు త్వరలో పట్టణంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభిస్తానని తెలిపారు. పరిష్కరించదగిన సమస్యలను త్వరతగతిన పరిష్కరించేలా కార్యాచరణ అమలు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, వైస్‌చైర్మన్లు సీహెచ్ ఉమామహేశ్వరి, ఎస్ బాలయ్య, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, మున్సిపల్ విప్ పూజారి లక్ష్మి పాల్గొన్నారు.

దుస్తులు అందజేత

నాయుడుపేటటౌన్: పట్టణంలోని భూపయ్య కాలనీలో శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక ఆధ్వర్యంలో కాలనీలోని వారందరికీ దుస్తులు, బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కామిరెడ్డి రాజారెడ్డి, బైనా మల్లికార్జునరెడ్డి, కలికి మాధవరెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి, రత్నశ్రీ, కలకటం జయరామయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చదలవాడ కుమార్ పాల్గొన్నారు.

5 మసీదుల్లో ఇఫ్తార్ విందు



నాయుడుపేటటౌన్: పట్టణంలోని జామీయ మసీదుతోపాటు మరో నాలుగు మసీదుల్లో ముస్లింలకు శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఇచ్చి గోవిందరాజు, రాహుల్ అనే ఇద్దరు మతసామరస్యతకు నిదర్శనంగా నిలిచారు. ముతవల్లీ హాజీ రంతుల్లా సాహెబ్, గౌరవాధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ ప్రార్థనల్లో పాల్గొన్నారు.

అవగాహనతోనే అగ్ని ప్రమాదాల నివారణ

గూడూరు: ప్రజలకు అవగాహన కల్పించడంతోనే అగ్ని ప్రమాదాలను నివారణ సాధ్యమని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు పేర్కొన్నారు. పాత బస్టాండ్‌లోని అగ్నిమాపక కేంద్రంలో ఎమ్మెల్యే, ఆర్డీఓ కిరణ్‌కుమార్‌తో కలిసి శుక్రవారం వారోత్సవాల కరపత్రాలు ఆవిష్కరించారు. కమిషనర్ సాయినాథ్ పాల్గొన్నారు.

వెంకటగిరిలో.. వెంకటగిరి: అగ్నిమాపక వారోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. కేంద్రం అధికారి వి నారాయణ, బాబ్జీ పాల్గొన్నారు.

కోటలో.. కోట: స్థానిక ఫైర్‌స్టేషన్ వద్ద అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించి, ర్యాలీ చేసి, కరపత్రాలను పంపిణీ చేశారు. చలమయ్య పాల్గొన్నారు.

రాపూరులో.. రాపూరు: అగ్నిమాపక కేంద్రంలో వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణలో సీఐ కోటేశ్వరావు, అనిల్‌కుమార్ కుప్పయ్య పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
మైపాడ్ బ్రాంచ్, మైపాడ్, నెల్లూరు

స్వాధీనత ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1) క్రింద) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలంగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (64 ఆఫ్ 2002) యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **భారతీయ స్టేట్ బ్యాంక్**, అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నోటీసులో పేర్కొన్న బకాయి **తేది.19.12.2022 నాటికి రూ.48,70,383/- (అక్షరాల నలభై ఎనిమిది లక్షల డెబ్బై వేల మూడు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే)** మరియు **తేది. 20.12.2022** నుండి తదుపరి వడ్డీతో మరియు ఖర్చులతో సహా సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **లోన్ ఖాతా నెం.36963679228 (హెచ్.టి.ఎల్)** ఋణగ్రహీతలు : **1) శ్రీ శేషం నిరంజన్, తండ్రి. లేటు వెంకట కృష్ణయ్య**, నివాస డోర్ నెం. 15/808, వలయానందపురం, తూర్పు గూడూరు, గూడూరు, ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా. **2) శ్రీమతి శేషం అశ్విని, భర్త. శేషం నిరంజన్**, నివాస డోర్ నెం.15/808, వలయానందపురం, తూర్పు గూడూరు, గూడూరు, ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా. వారిని కోరుతూ **తేది.19.12.2022** న డిమాండ్ నోటీసు జారీచేసినారు. ఋణగ్రహీతలచే ఈ పైన చెప్పబడిన నోటీసు స్వీకరించబడలేదు. కావున అదే నోటీసు **తేది.06.02.2023 న సాక్షి (తెలుగు దినపత్రిక) మరియు తేది.08.02.2022 ది హన్స్ ఇండియా (ఇంగ్లీష్ దినపత్రిక)** లలో ప్రచురించబడింది.

ఋణగ్రహీతలు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ఋణగ్రహీతకు / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్‌లో 8 తో చదివే సదరు యాక్టులోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన ఋణగ్రహీతలు **శ్రీ శేషం నిరంజన్, తండ్రి. లేటు వెంకట కృష్ణయ్య మరియు శ్రీమతి శేషం అశ్విని, భర్త. శేషం నిరంజన్ గార్లకు** చెందిన దిగువ వివరించిన ఆస్తి **తేది.11.04.2023** న స్వాధీనం చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతలు / హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **తేది.11.04.2023 నాటికి రూ.49,01,609/- (అక్షరాల నలభై తొమ్మిది లక్షల ఒక వెయ్యి ఆరు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే)** వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఛార్జీలతో కలిపి చెల్లించవలసినదిగా భారతీయ స్టేట్ బ్యాంక్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్ ఆస్తి : (శ్రీ శేషం నిరంజన్, తండ్రి. వెంకట కృష్ణయ్య మరియు శ్రీమతి శేషం అశ్విని, భర్త. శేషం నిరంజన్ గార్ల పేరున గల రిజిష్టర్డ్ అమ్మకం డీడ్ నెం.5716/2015 & 1559/2016 ప్రకారం)

నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్‌పేట సబ్-రిజిస్ట్రేషన్, నెల్లూరు రూరల్ మండలం, వావిలేటిపాడు గ్రామ పంచాయితీ ఏరియా, వావిలేటిపాడు గ్రామం, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధిలోని (ది ఆంధ్రప్రదేశ్ యాక్ట్ నెం.25 యొక్క 1994) సర్వే నెం.20 లోని భూమి ఎకరా 4.88 సెంట్లు విస్తీర్ణం గల భూమి మరియు సర్వే నెం. 19/4 లోని విస్తీర్ణం ఎకరా 1.09 సెంట్లు గల భూమి లోని మొత్తం ఎకరా 5.97 సెంట్లు యొక్క భూమిని ఇంటి ప్లాట్లుగా మార్చబడిన "3ఎమ్-హామ్లెట్" "క్లాసిక్-ఐ-హోమ్స్" "విల్లా నెం.12" లే-అవుట్ ప్లాన్ ప్లాట్ నెం.12 ప్రకారం విస్తీర్ణం 25 అంకణములు లేదా 200 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలం మరియు 1800 చ॥అ॥ల ఆర్.సి.సి. రూఫ్ డూప్లెక్స్ ఇంటి తో కలదు. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.13, దక్షిణం : ప్లాట్ నెం.11, పడమర : 33 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు, ఉత్తరం : రిజర్వు చేయబడిన ఓపెన్ స్పేస్.

విస్తీర్ణం 25 అంకణములు లేదా 200 చ॥గ॥లు గల స్థలం మరియు 1800 చ॥అ॥ల విస్తీర్ణం గల ఆర్.సి.సి. రూఫ్ డూప్లెక్స్ ఇల్లు "3ఎమ్-హామ్లెట్" "క్లాసిక్-ఐ-హోమ్స్" "విల్లా నెం.12" యొక్క ప్లాట్ నెం.12 తో ఉన్న పైన పేర్కొన్న హద్దులు అన్ని ఈజిమెంటరీ హక్కులతో కలదు.

తేది : 11.04.2023
ప్రదేశం : నెల్లూరు

సం/-అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్, మైపాడ్ బ్రాంచి